# తెలంగాణ కానుక

www.telangananakanuka.com | RNI NO:TELTEL/2023/85625 | తెలుగు దినపత్రిక

హైదరాబాద్ - రంగారెడ్డి | బుధవారం | 03-06-2026 | సంపుటి : 4 | సంచిక : 152 | పేజీలు : 8 | వెల : రూ.4


## కారుణ్య నియామకాలకు కుమార్తెలూ అర్హులే

### సంచలన తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ,జూన్, 02, తెలంగాణ కానుక:** కారుణ్య నియామకాలకు వివాహిత కుమార్తెలు కూడా అర్హులేనని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహిత మిగతా 2వ పేజీలో

# తెలంగాణ కోటి రత్నాలవీణ



- త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- రుణమాఫీతో రైతులను రుణ విముక్తి చేశాం
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం
- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- తొలి ఏడాదిలోనే రూ.22 వేల కోట్లు జమ
- సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చిత్తశుద్ధి
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకం
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్
- సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ



**హైదరాబాద్, జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ మిగతా 2వ పేజీలో



## సర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన

- పంటల వైవిధ్యంపై గ్రామసభల్లో రైతులకు సూచన
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్

**హైదరాబాద్, జూన్, 02, తెలంగాణ కానుక:** ఓటరు జాబితా పక్రియలో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. 'సర్' పక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 4, 6, 9, 10 తేదీల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన వివరించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై కలెక్టర్లలో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో పంటల వైవిధ్యతపై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణంపైనా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామసభల్లో మిగతా 2వ పేజీలో

## భారత్‌లో ఎబోలా టెన్షన్..

- ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి
- అప్రమత్తమైన భారత ప్రభుత్వం




**న్యూఢిల్లీ, జూన్, 02, తెలంగాణ కానుక:** కాంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా మిగతా 2వ పేజీలో

## అకాల వర్షాలతో రైతులు కన్నీరు

- తడిసి ముద్దవుతున్న వరి ధాన్యం
- ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు



**న్యూఢిల్లీ, జూన్, 02, తెలంగాణ కానుక:** ఆరుగాలం కష్టపడి పండించిన పసిడిపంట చేతికొచ్చే సమయానికి అన్నదాతను ప్రకృతి పగబట్టి ఆడుకుంటోంది. ఉదయం పూట భగభగ మండుతున్న ఎండలు కమ్మేస్తుంటే.. రాత్రి కాగానే విరుచుకుపడుతున్న కారుమబ్బులు, భయపెడుతున్న ఈదురుగాలులు, అకాల వర్షాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాతావరణం పూర్తిగా అతలాకుతలమైంది. పగలు దంచికొడుతున్న ఎండల తీరు ఒకలా ఉంటే రాత్రివేళ ముంచుకొస్తున్న అకాల వర్షాలు రైతన్నల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రకృతి కన్నెర్ర చేయడంతో స్వేదం చిందించి పండించిన ధాన్యం రాశులు కళ్ల ముందే తడిసిపోతుంటే ఆ దృశ్యాలు చూసి కర్షకులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ విభిన్న మిగతా 2వ పేజీలో

## జూన్ 4న కేరళలోకి నైరుతి రుతుపవనాలు

మిగతా 3వ పేజీలో

- దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే ఛాన్స్
- దక్షిణాది రాష్ట్రాల్లో విస్తృతంగా వర్షాలు

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగు లేదు

- తమతో పోటీకి దిగే ప్రత్యర్థులే లేరు
- రాష్ట్ర అభివృద్ధికి కేబినేట్ జట్టుగా పనిచేస్తోంది
- తామంతా నూరుశాతం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం
- ధాన్యం సేకరణ వైఫల్యం ముమ్మాటికీ బిజెపిదే
- మీడియాతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



**ఖమ్మం, జూన్, 02, తెలంగాణ కానుక:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై మీడియా దృష్టి పెట్టాలని.. ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రతి ఒక్కరూ సర్ మ్యాపింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తెలంగాణ అవతరణ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులే మిగతా 2వ పేజీలో

## తెలంగాణ సంస్కృతిని ముందుకు తీసుకెళతాం

- అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఢిల్లీలో తెలంగాణ అవరతణ వేడుకల్లో నితిన్ నబీ




**న్యూఢిల్లీ, జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ అభివృద్ధి, సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లాలన్నది బీజేపీ సంకల్పం' అని బిజెపి జాతాయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. పీఎం కిసాన్ యోజన ,ముద్ర లోన్లు, జన్ ధన్ ఖాతాలు అందించాం. మౌలిక వసతులు,రోడ్లు,రహదారులు,రైల్వేలైన్లు ఏర్పాటు చేస్తున్నాం. వికసిత భారత్ కావాలంటే వికసిత తెలంగాణ కావాలి. ఒక అవినీతి పరుడు చేతుల్లోంచి మరో అవినీతి పరుడి చేతుల్లోకి వెళ్ళింది. తెలంగాణ కలలును సాకారం చేస్తాం' అని నితిన్ నబీన్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అలానే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, టీజీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు మిగతా 3వ పేజీలో

## రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి

- ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తాం
- తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి పొన్నం



**సిద్దిపేట, జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా కృషి చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిని గౌరవిస్తామని మాటిచ్చారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ వేడుకల్లో మిగతా 3వ పేజీలో

CMYK CMYK

తెలంగాణ కానుక

# పెట్రోల్ రేషనింగ్ పెడితేనే మేలు !



చమురు మంటలు చల్లారేలా లేవు. ఇప్పటికే వరుసగా నాలుగుసార్లు పెట్రో ధరలను పెంచేశారు. వాణిజ్య సిలిండర్ ధరలు అమాంతంగా పైకి ఎగబాకాయి. పెట్రో సంక్షోభం ఇంకెన్నాళ్లో తెలియదు. అంతర్జాతీయం గా ముడి చమురు ధరలు పెరగడంతో భారత్ లాంటి దేశాలకు గుదిబండగా మారింది. ధరల దాడి ఇప్పట్లో ఆగేలా లేదు. పొదుపు మంత్రం పాటించిన ప్రధాని మోడీ అన్నింటా విఫలం అవుతోంది. పొదుపు ప్రభుత్వంలో కానరావడం లేదు. ధరలను అదుపు చేసే చిత్తశుద్ది కనిపించడం లేదు. పెట్రో ధరలతో అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఉప్పులు, పప్పులు మొదలుకుని అన్నీ పెరుగుతున్నాయి. వంటనూనెల ధరలు సలసల కాగుతున్నాయి. వీటిపై సమీక్షించాల్సిన కేంద్రం మిన్నకుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినా, వాటి డిమాండ్ తగ్గడం లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ పెట్రో, డీజిల్, గ్యాస్ అనివార్యం అయ్యింది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగడంతో వినియోగదారులు వేరే సరుకుల కొనుగోలు తగ్గించి పెట్రో ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు. అందుచేత పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడు వాటి డిమాండ్ తగ్గకపోగా ఇతర సరుకుల డిమాండ్ పడిపోతుంది. దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యం దిశగా అడుగులు వేస్తుంది. చమురు ఉత్పత్తుల సరఫరా ఎంతగా తగ్గితే అంతగా వాటి ధరలు పెరుగుతాయి. తగ్గిపోయిన సరఫరాకు తగ్గట్టు వాటి డిమాండ్ తగ్గిపోవాలంటే అంత ఎక్కువగా వాటి ధరలు పెరగాలి. అప్పుడు ఆర్థిక వ్యవస్థ అంత తీవ్రంగా మాంద్యంలో కూరుకుపోతుంది. దీనిపై ఆర్‌బిఐ గానీ, కేంద్రం కానీ సమీక్షించి చర్యలకు ఉపక్రమించడం లేదు. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధంతో ప్రపంచ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కు దాటేసింది. ప్రజలపైకి పెరిగిన చమురు భారాలను నెట్టడం అనివార్యంగా అనుసరిస్తున్నారు. ధరలు పెంయడం మినహా మిగతా చర్యలపై కేంద్రంలోని ఏ పాలకులు ఆలోచన చేయడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి వారి అవగాహన రాహిత్యం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలి. చమురు ధరలు పెరగడం అనేది దాని సరఫరా తగ్గినందువలన సంభవించేది కాదు. నిజానికి ఇప్పుడు ఒకవైపు యుద్ధం కొనసాగుతున్నా, చమురు నిల్వలు సరఫరాను కొనసాగించగల స్థాయిలోనే ఉన్నాయి. చమురు నిల్వలకు కొరత ఏర్పడబోతుందన్న అంచనాలతో ధరలు పెంచేస్తున్నారు. సరఫరా తగ్గడం, అంతర్‌ఆజతీయంగా బ్యారెల్ ధరలు పెరగడంతో ఆ భారం ప్రజలపై నెట్టేస్తున్నారు. వాస్తవానికి ఆర్థిక మాంద్యం వల్లే చమురు సరఫరాకు, డిమాండ్‌కు మధ్య సమతూకం ఏర్పడుతుంది. పెట్రో కొరత ఏర్పడినప్పుడు విచ్చలవిడి వినయోగాన్ని అదుపు చేయాలి. ప్రధానంగా సంపన్న వర్గాల వినియోగాన్ని నియంత్రించాలి. చమురు దిగుమతులు తగ్గినప్పుడు ఆ ప్రభావం వలన వినిమయం కూడా తగ్గిపోయి, ప్రత్యామ్నాయాల వైపు దృష్టి మళ్ళి దేశీయ ఉత్పత్తుల కోసం డిమాండ్ పెరుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ మీద ఈ విధానం ప్రభావం చూపుతుంది. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినప్పుడు దేశీయంగా పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచకపోతే ఆ పెట్రో ఉత్పత్తులను దేశీయంగా ఉత్పత్తి చేసేవారు. పంపిణీ చేసేవారు నష్టపోతారు. ఆ నష్టాన్ని ప్రభుత్వం సబ్సిడీ ద్వారా భరించవచ్చు. అప్పుడు చమురు దిగుమతులకు మనం డాలర్ల రూపంలో చెల్లించవలసినది 8 శాతం పెరుగుతుంది. పెట్రో ఉత్పత్తుల రేషనింగ్ ద్వారా సంపన్నుల వినిమయాన్ని అదుపు చేస్తే అప్పుడు వారి వినిమయం వేరే ఉత్పత్తులవైపు మరలుతుంది. ఉపాధి కూడా పెరగవచ్చు. అంతే కాదు, శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు పడిపోకుండా నిలబడతాయి. కేవలం సంపన్నుల వినిమయాన్ని మాత్రమే రేషనింగ్ ద్వారా అదుపు చేస్తే దానివల్లే పెట్రో వినిమయం అవసరమైన మోతాదు మేరకు తగ్గిపోతుందని కూడా చెప్పలేము. ఇది అందరికీ వర్తించాలి. ఇక్కడ మోడీ ప్రకటించిన పొదుపును అందరూ పాటించేలా తప్పనిసరి చేయాలి. పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచడం గాని, తద్వారా కోట్లాదిమంది ప్రజల మీద భారాలను మోపడం కాని, దేశ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం పెరగడానికి దోహదపడుతుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడంతో, తక్కిన ఉత్పత్తుల వినియోగం బాగా తగ్గిపోయింది. పైగా వినియోగదారులే పెట్రో ధరల పెంపు భారాన్ని కూడా భరించవలసి వచ్చింది. దాంతో సర్వత్రా ద్రవ్యోల్బణ పరిస్థితులు నెలకొన్నాయి. ఢిల్లీలో కాలుష్యాన్ని కంట్రోల్ చేయడానికి వాహనాలపై ఆంక్షలు విధించారు. ఇప్పుడు పెట్రోల్ కోసం కూడా ఇలా అంక్షలు విధించి ప్రజలను భాగస్వాములను చేయాలి. తగిన పద్ధతిలో కట్టుదిట్టంగా దానిని అమలు చేయడం సాధ్యమే. ఇలా చయడంతో పాటు, కాలర్ల అమ్మకాలనపైనా ఆంక్షలు విధించాలి. దీంతో పెట్రో ఆదాతో పాటు, కాలుష్యం కూడా తగ్గగలదు. ఎన్నో ప్రత్యామ్నాయ పద్దతులను అధ్యయనం చేయాల్సి ఉంది. అప్పుడే ధరల భారాన్ని ప్రజలపై పడకుండా చూడవచ్చు. నిల్వలు కరిగిపోకుండా చేయవచ్చు.




## కారుణ్య నియామకాలకు
# కుమార్తెలూ అర్హులే
### సంచలన తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు

**మొదటిపేజీ తరువాత :** కుమార్తెను కుటుంబం నిర్వచనం నుంచి మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. అలహాబాద్ హైకోర్టు తీర్పును కొట్టివేస్తూ, బాంబే హైకోర్టు తీర్పుతో ఏకీభవించింది. వివాహం కారణంగా అర్హత ఉన్న కూతురికి సామాజిక సంక్షేమ ప్రయోజనాలు లేకుండా చేయడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. యూపీకి చెందిన ఒక వివాహిత మహిళ తన తల్లి మరణం తర్వాత రేషన్ షాప్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయగా, 'వివాహిత కూతురు' అనే కారణంతో నిరాకరించారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు యూపీ అధికారులను నాలుగు వారాల్లో లైసెన్స్ ఇవ్వాలని ఆదేశించింది.

## సర్ ప్రక్రియపై ప్రజల్లో
# అవగాహన



**మొదటిపేజీ తరువాత :** పంటల వైవిధ్యీకరణపై రైతులకు సూచనలు చేయాలన్నారు. వర్షాకాల సన్నద్ధతపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నీటి నిల్వల నివారణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు. మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలని చెప్పారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎస్‌హెచ్‌జీ సభ్యుల భాగస్వామ్యంతో గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్లకు సీఎస్ రామకృష్ణారావు సూచనలు చేశారు.

## భారత్‌లో ఎబోలా
# టెన్షన్..



**మొదటిపేజీ తరువాత :** వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక ప్రకటన ద్వారా చెప్పింది. తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. మే 17, 2026న ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్ గా ప్రకటించింది. అలాగే ఆఫ్రికా సీడీసీ సైతం దీనిని ఖండాంతర భద్రతా ముప్పుగా పరిగణించిందని 'ద హిందూ' పత్రిక తన నివేదికలో తెలిపింది. ఈ ప్రమాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మే చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, విమానాశ్రయాల్లో పటిష్టమైన స్క్రీనింగ్, నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఇప్పటివరకు ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదనీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ముందస్తు జాగ్రత్తగా అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి చేశారు.గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి నేరుగా వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించి వచ్చిన వారు కచ్చితంగా స్వీయ నిర్బంధంలో ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ గట్టిగా సూచించింది. ఒకవేళ ఆ ప్రయాణికులలో అకస్మాత్తుగా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు, లేదా శరీరంలో ఎక్కడినుంచైనా అకారణంగా రక్తస్రావం కావడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే స్థానిక ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలి. సాయం కోసం వెంటనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ '1075' కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది. సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఇతరులకు వ్యాధి సోకకుండా నిరోధించవచ్చని ది హిందూ రిపోర్ట్ చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పంపింది. ఆసుపత్రులలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, పరీక్షల కోసం ల్యాబొరేటరీలను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి

## అకాల వర్షాలతో
# రైతులు కన్నీరు



ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు వాగుల్లా ప్రవహించడంతో వడ్లు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. ముఖ్యంగా తాంసి మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ ఆరబోసిన జొన్న పంటతో, నిస్సహాయ స్థితిలో ఉన్న రైతులతో కిటకిటలాడుతోంది.

**మొదటిపేజీ తరువాత :** వాతావరణ పరిస్థితులు జిల్లావ్యాప్తంగా రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. కల్లాల్లో, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ధాన్యం విక్రయించడానికి వచ్చిన కర్షకులు చెప్పనలవికాని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో పగలు రాత్రి కష్టపడి సాధించిన దిగుబడులను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. రోజుల తరబడి మార్కెట్ యార్డుల్లోనే పడిగాపులు కాస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. కల్లాల వద్ద, రోడ్ల పక్కన కుప్పలు పోసిన ధాన్యం వర్షానికి తడవకుండా ప్లాస్టిక్ కవర్లు కప్పుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడుపుతున్నారు. రోడ్లపైనే వరి కుప్పలు భారీగా పేరుకుపోవడంతో అటు వాహనదారులకు సైతం ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.గత రెండు మూడు రోజులుగా విరామం లేకుండా కురుస్తున్న అకాల వర్షాలకు జిల్లాలోని సాత్నాల, బేలా, జైనథ్, భోరజ్ మండలాల్లో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మార్కెట్ కేంద్రాల వద్ద ఆరుబయట నిల్వ ఉంచిన కంటికి రెప్పలా కాపాడుకున్న జొన్న కుప్పలు అడపాదడపా కురుస్తున్న వానలకు తడిసిపోతుండటంతో వాటిని పదేపదే ఎండబెట్టుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తూ అలిసిపోతున్నారు. కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగడానికి ప్రధానంగా గన్నీ బ్యాగులు, లారీలు, హమాలీల కొరత కారణమని స్పష్టమవుతోంది. నిండిన బస్తాలను తరలించేందుకు లారీలు సకాలంలో రాకపోవడం, తూకాలు వేసేందుకు తగినంత మంది కూలీలు దొరకకపోవడంతో కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం పదిహేను ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు.. ఇప్పటి వరకు సుమారు రెండు లక్షల క్వింటాళ్ల వరిని మాత్రమే కొనుగోలు చేయగలిగారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాకపోవడంతో వారం రోజులు గడిచినా రైతుల నిరీక్షణ యథాతథంగా కొనసాగుతూనే ఉంది. బస్తాల కొరత అన్నదాతల పాలిట పెను శాపంగా మారింది. క్షణం క్షణం మారుతున్న వాతావరణ పరిస్థితులు, అధికారుల నిర్లక్ష్యం వెరసి రైతుల సహనాన్ని తీవ్రంగా పరీక్షిస్తున్నాయి.

# రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగు లేదు



**మొదటిపేజీ తరువాత :** లేరని వ్యాఖ్యానించారు. 'రైతు వ్యతిరేక పార్టీ భాజపానే. పని చేసే పార్టీలకు ప్రచారం అవసరం లేదు. అసెంబ్లీ, ఎంపీ, మున్సిపల్ ఎన్నికల్లో మా సత్తా చూపించాం. జిల్లా పరిషత్ ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించే అంశంపై ప్రభుత్వం చాలా బలంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రస్తుత తెలంగాణ మంత్రివర్గం రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక టీమ్‌లా అద్భుతంగా పనిచేస్తోందని డిప్యూటీ సీఎం కొనియాడారు. అందరి లక్ష్యం తెలంగాణ అభివృద్ధి మాత్రమేనని, క్షేత్రస్థాయిలో పనిచేసే పార్టీలకు ఎలాంటి ఆర్భాటపు ప్రచారాలు అవసరం లేదని, ప్రజలకు సేవ చేయడమే తమ మొదటి ప్రాధాన్యతని స్పష్టం చేశారు. అసెంబ్లీ, లోక్‌సభ , మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుందని గుర్తు చేస్తూ.. ప్రస్తుత ప్రభుత్వ పాలనకు తాను వంద శాతం మార్కులు వేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఇదే ఊపుతో రాబోయే జిల్లా పరిషత్ ఎన్నికలపై కూడా ప్రభుత్వం త్వరలోనే సరైన నిర్ణయం తీసుకుంటుందని, 2028 లో జరిగే తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ప్రత్యర్థులే ఎవరూ లేరని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు, రాజకీయ పరిణామాలు , ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా అధికారులు పనిచేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తోందని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ సంస్కృతిని ముందుకు తీసుకెళతాం

- అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఢిల్లీలో తెలంగాణ అవతరణ వేడుకల్లో నితిన్ నబీ

**మొదటిపేజీ తరువాత :** హాజరయ్యారు. ఈ సందర్భంగా నితిన్ నబీన్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, ప్రజల పోరాట స్ఫూర్తిని కొనియాడుతూ, అభివృద్ధి పథంలో రాష్ట్రం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చిన్న రాష్ట్రాల అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాలు ఏర్పాటు చేశాం. తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ఇచ్చాం. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పిస్తున్నా. అమరవీరుల కలలు కన్న రీతిలో ఇంకా రాష్ట్రం వెనుకబడి ఉంది. చిన్నమ్మ సుష్మా స్వరాజ్ తెలంగాణ ఏర్పాటుకు కృషి చేశారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వారు అధికారంలో ఉన్నారు. రాష్టా అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. జార్ఖండ్ ఏర్పాటు సమయంలో జార్ఖండ్ ఏర్పాటు కానివ్వం అన్నవారే ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నారు.

## రాజకీయాలు అతీతంగా
# తెలంగాణ అభివృద్ధి



**మొదటిపేజీ తరువాత :** భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను చదివి మంత్రి వినిపించారు. అలాగే, హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను మంత్రి ఎగురవేశారు. హుస్నాబాద్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ నంబర్ 3 ద్వారా తెలంగాణ ఏర్పాటైందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తె తెలంగాణ అనేది కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదని, కోట్లాదిమంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని చెప్పుకొచ్చారు. త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ, నేడు అభివృద్ధి సంక్షేమానికి చిరునామాగా నిలిచిందని ఉద్ఘాటించారు. తెలంగాణను ప్రజాపాలన ప్రభుత్వంలో మరింత సమానత్వంతో, మరింత ప్రగతితో ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# తెలంగాణ కోటి రత్నాలవీణ



**మొదటిపేజీ తరువాత :** అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. “పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది” అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు.

## విశిష్ట సేవలు అందించిన విద్యావేత్త నిరంజన్ ను ఘనంగా సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి
### ప్రధానోపాధ్యాయులు నిరంజన్ ను సన్మానించిన మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి





**మణికొండ, జూన్, 02, తెలంగాణ కానుక:** రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వము ప్రతిభను గుర్తించి విశిష్ట సేవలు అందించిన విద్యావేత్తలను సన్మానించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మణికొండలో గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వి. నిరంజన్ ను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్మానించారు.. మణికొండ జిల్లా పరిషత్ స్కూల్ లో మంగళవారం మణిక్కొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణ రెడ్డి నిరంజన్ ను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ మణిక్కొండ స్కూల్ లో ఉత్తమమైన బోధన అందిస్తూ విద్యార్థులకు క్రమశిక్షణ పెంపొందిస్తూ పదవ తరగతిలో ఉత్తమమైన ఫలితాలు సాధిస్తూ పాఠశాలకు మణికొండ పేరును రాష్ట్ర స్థాయిలో పేరు తీసుకరావడం ఎంతో గర్వించదగ్గ విషయం అని అన్నారు... నిరంజన్ ను సన్మానించిన వారిలో మండల పరిషత్ పాఠశాల ప్రాదానోపాధ్యాయులు దశరథ్ నాయక్ నాయకులు బషీర్ శ్రవణ్ నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు..

## జూన్ 4న కేరళలోకి నైరుతి రుతుపవనాలు



**న్యూఢిల్లీ, జూన్, 02, తెలంగాణ కానుక:** దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు స్వల్ప ఆలస్యంతో కేరళలోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్నాయి. భారత వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం జూన్ 4న కేరళ తీరాన్ని రుతుపవనాలు తాకే అవకాశం ఉంది. దీంతో దేశంలో అధికారికంగా వర్షాకాలం ప్రారంభం కానుంది. రుతుపవనాల రాకతో దక్షిణ భారత రాష్ట్రాల్లో వచ్చే ఆరు నుంచి ఏడు రోజుల పాటు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా కేరళలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 7 సెంటీమీటర్ల నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

## కిస్మత్‌పూర్‌లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు
- పాల్గొన్న మహేష్ యాదవ్, భీమార్జున్ రెడ్డి, నిరుడు శేఖర్ ముదిరాజ్
- తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేది బీజేపీయే -- శేఖర్ ముదిరాజ్



**బండ్లగూడ, జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో కిస్మత్‌పూర్ 122వ డివిజన్‌లోని వివేకానంద సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుండగా, తెలంగాణలో కూడా బీజేపీ ప్రజలకు నమ్మకమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందని తెలిపారు. రైతులు, యువత, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే బీజేపీ లక్ష్యమని, అవినీతి రహిత పాలనతో అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా పార్టీ కృషి చేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ భవిష్యత్తు కోసం బీజేపీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్, స్వర్ణలత-భీమార్జున్ రెడ్డి, మల్లారెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ రావు, భాస్కర్ రెడ్డి, పవన్ సాయి, ప్రవీణ్ గౌడ్, సాయి యాదవ్, శివ, నరేష్, వెంకటేష్, పవన్ బాబు, స్వామి, విటలయ్య, సందీప్, ఈగ లక్ష్మణ్, కిరణ్, ప్రేమ్ కుమార్, నాగరాజు రెడ్డి, సాయి రెడ్డి, ఉదయ్, స్థానిక ప్రజలు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు జిల్లా ప్రజా ప్రతినిధులు కె ఎల్ ఆర్



**మహేశ్వరం, జూన్, 02, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జాతీయజెండాను ఎగరేసిన శ్రీధర్ బాబు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్న ప్రభుత్వ పెద్దలు మంత్రితోపాటు జిల్లా ప్రజా ప్రతినిధులు సహా కేఎల్ఆర్ హాజరు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహా ప్రజా ప్రతినిధులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం సహా ఇంటింటికి ఉచిత విద్యుత్ సహా పేదలకు సన్నబియ్యం, రేషన్ కార్డులను అందిస్తున్నామని చెప్పారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు స్కిల్ యూనివర్శిటీ సహా అనేక పథకాలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వంపై భారం పడినా సంక్షేమం ఆగకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు సహా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీతో రంగారెడ్డి జిల్లా సహా మహేశ్వరం నియోజకవర్గం చిత్రపటం ప్రపంచ స్థాయిలో గుర్తింపు వస్తుందని కిచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## సోనియా గాంధీ చారిత్రాత్మక నిర్ణయంతోనే తెలంగాణ సాకారం
### రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వేడుకల్లో టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం, జూన్, 02, తెలంగాణ కానుక:** అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ ఏర్పాటు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించిన అధికారిక వేడుకల్లో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గుర్తించి, రాజకీయ లాభనష్టాలను పక్కన పెట్టి, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రసాదించిన ‘తెలంగాణ తల్లి’ మన సోనియా గాంధీ ఎందరో అమరవీరుల బలిదానాలకు గౌరవాన్ని ఇస్తూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఆ చారిత్రాత్మక నిర్ణయం వల్లే ఈరోజు మనం స్వరాష్ట్రంలో ఆత్మగౌరవంతో పండగ జరుపుకుంటున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో, ప్రజా ప్రభుత్వ ఆధ్వర్యంలో అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పాటు -రవికాంత్ రెడ్డి
- మణికొండ బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మణికొండ, జూన్, 02, తెలంగాణ కానుక:** అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పాటు అని రవికాంత్ రెడ్డి అన్నారు. మణికొండ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మణికొండ శివపురి కాలనీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి. మాజీ అధ్యక్షులు చిలుకూరి బీరప్ప. మాజీ కో ఆప్షన్ నెంబర్ జై సిద్ధప్ప. రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షురాలు సిహెచ్ ఇందిరా. మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత అప్పల. ప్రధాన కార్యదర్శి జి వినోద్ ఉపాధ్యక్షులు మధు ఓర్స్. వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట చారి కే రమేష్. ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బి శివకుమార్. వైస్ ప్రెసిడెంట్ భీమ్ రెడ్డి. దేవేందర్ అన్న నాగిరెడ్డి బాలకృష్ణ. బాల్రాజ్. రమణ. రఘుపతి. ఏ రమణ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## శంషాబాద్ జోనల్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**శంషాబాద్ జూన్, 02, తెలంగాణ కానుక:** శంషాబాద్ జోనల్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంషాబాద్ జోన్ జోనల్ కమిషనర్‌కే. చంద్రకళ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ..... తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సర్కిల్-18 డిప్యూటీ కమిషనర్ బి. సుమన్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్ కె. సుశ్మ మహేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు రావులకోళ్ల నాగరాజ్



**బండ్లగూడ, జూన్, 02, తెలంగాణ కానుక:** కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రావులకోళ్ల నాగరాజ్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కిస్మత్‌పూర్, బండ్లగూడ జాగీర్, హైదర్‌షాకోట్ డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ పెద్ద సంఖ్యలో పాల్గొని బండ్లగూడ మెయిన్ రోడ్డులోని పరమేష్ కేఫ్ చౌరస్తా వద్ద తెలంగాణ



రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరువలేమని, తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడి త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజ్ మాట్లాడుతూ, పదవి త్యాగంతో మొదలై ప్రాణత్యాగానికైనా సిద్ధపడిన తెలంగాణ అమరవీరులకు, తెలంగాణ రాష్ట్ర సాధనకు రథసారథిగా నిలిచింది కేసీఆర్ అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడిన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) త్యాగాలను గుర్తు చేశారు. అనేక అవరోధాలను అధిగమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు కేసీఆర్ అని కొనియాడారు. ఉద్యమకారుల త్యాగాలు, కేసీఆర్ పోరాట పటిమ కలిసొచ్చిన రోజే తెలంగాణ ఆవిర్భావ దినమని, అది తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని నాగరాజ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వి. రాముడు యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ప్రదర్శించిన త్యాగం, పట్టుదల, నాయకత్వం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు వంటి సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది కుటుంబాలకు భరోసా కల్పించిందన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ కేసీఆర్ నాయకత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టబోతున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించి కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, ప్రేమ్ గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ



గంగాని రవికుమార్, కోశాధికారి శాంతి కుమార్, పాండు, మహిళా అధ్యక్షురాలు శాంతి నాయక్, సుధాకర్ గౌడ్, నవీన్ కుమార్ ముదిరాజ్, పెంటయ్య యాదవ్, మహమ్మద్ ఇస్మాయిల్, శ్యాముల్, ఇంతియాజ్, చంద్రశేఖర్, ఉదయ్ గౌడ్, చంద్రశేఖర్, మహేందర్, సందీప్, ప్రసాద్, పక్రుద్దీన్, పి మహేష్, మల్లీశ్వరి, రాజేష్, రాజ్ కుమార్, నాగరాజు, అస్మిన్ కుమార్, సంతోష్ గౌడ్, యాదగిరి, ఏ వెంకటేష్, సయ్యద్ అప్రోచ్, మాలిక్, సుబ్బారావు, దామోదర్, పరశురాం, యాదగిరి, పెంటయ్య, టిల్లు, మాధవి, జ్యోతి, లక్ష్మి, శ్రీనివాస్, శ్రీకాంత్, యు చంద్రశేఖర్, తదితరులు పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల త్యాగాల పునాదులపైనే 'బంగారు తెలంగాణ

- పెబ్బేరులో ఆవిర్భావ వేడుకల్లో బిఆర్ఎస్ నేతల నివాళి!
- పట్టణ పార్టీ అధ్యక్షుడు వి. దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఘన సన్మానం..



**పెబ్బేరు, జూన్, 02, తెలంగాణ కానుక:** పెబ్బేరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పెబ్బేరు పట్టణ పార్టీ అధ్యక్షుడు వి. దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఎగురవేసి, తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో చురుగ్గా పాల్గొని, ఆనాటి పోరాటంలో కీలక పాత్ర పోషించిన పలువురు ఉద్యమకారులను మండల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో ఉద్యమకారులు ఆనాటి పోరాట ఘట్టాలను, బందులు, నిరసనల జ్ఞాపకాలను తమ సహచరులతో పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. కేసీఆర్, నిరంజన్ రెడ్డిల పాలన సువర్ణాధ్యాయం: ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మరియు స్వరాష్ట్ర ప్రస్థానంలో వనపర్తి ముద్దుబిడ్డ, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సారథ్యం వనపర్తి నియోజకవర్గానికి ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుందన్నారు. ఆయన నేతృత్వంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అద్భుతంగా రూపుదిద్దుకుందని కొనియాడారు. ?అదేవిధంగా తెలంగాణ ప్రస్థానంలో కేసీఆర్ పదేళ్ల పాలన చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికిందని నేతలు స్పష్టం చేశారు. దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యలను కేవలం పదేళ్ల స్వల్ప కాలంలోనే పరిష్కరించి, తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్: కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోసి, ఎండిపోయిన భూములను సస్యశ్యామలం చేశారని నేతలు గుర్తుచేశారు. అవ్వాతాతలకు ఆసరా పెన్షన్లు, ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతులకు రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలతో ప్రతి పేదవాడి కళ్లల్లో ఆనందం నింపారన్నారు. ఒకప్పుడు చీకటి కోణంలో ఉన్న తెలంగాణకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించి, 'టీ-ఐపాస్' ద్వారా పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి కల్పించారని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా నీరు అందించి మహిళల తాగునీటి కష్టాలను తీర్చిన ఘనమైన సంకల్పం ఆయనదన్నారు. బతుకమ్మ వంటి తెలంగాణ సంస్కృతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి ఆత్మగౌరవాన్ని కాపాడిన నేత కేసీఆర్ అని, ఆయన నిర్మించిన బంగారు తెలంగాణ భావితరాలకు ఒక గొప్ప పాఠమని కొనియాడారు. ఈ ఘనమైన వేడుకల్లో మున్సిపల్ కౌన్సిలర్లు హరి శంకర్ నాయుడు, మన్యం సౌజన్య, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ పున్న విశ్వరూపం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రేస్వామి, మాజీ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డిలతో పాటు ముఖ్య నాయకులు గోపి బాబు, ఎద్దుల సాయినాథ్, ఈశ్వర్, రాజశేఖర్, శ్రీధర్ రెడ్డి, సహదేవుడు, వేణు, నరేష్, బాలస్వామి, భారతి, మహేష్, సీకే రాము, ఉస్మాన్, రమేష్, రామకృష్ణ, అఖిల్ చారి, రాముడు, రాజు, మహబూబ్, కరణ్, నబి, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు. వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం 91 మంది ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేసింది. దీంతో ప్రకటించిన ఖైదీలు జైళ్ల నుంచి విడుదల కానున్నారు. ఈ విషయాన్ని తెలంగాణ జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా వెల్లడించారు.**

**విడుదలవుతున్న ఖైదీలు సమాజంలో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని, మళ్లీ జైలు బాట పట్టకుండా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆమె సూచించారు. విడుదల అవుతున్న వారిలో 85 మంది పురుషులు, ఆరుగురు మహిళలు ఉన్నారు.**

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబుకు కలెక్టర్‌కు వినతి
- పాత్రికేయుల ఇండ్ల స్థలాల విషయంలో పాలసీ తయారు చేస్తున్నాం
- రంగారెడ్డి జిల్లా పాత్రికేయు లకు ప్రాధాన్యత ఉంటుంది
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు





టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కలెక్టర్ కి వినతి పత్రం అందిస్తున్న చిత్రం

**హైదరాబాద్, జూన్, 02, తెలంగాణ కానుక:** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ లకు రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీలో ఇండ్ల జాగాలు ఇవ్వాలన్న అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆలోచన మంచి పరిణామని అదే క్రమంలో ఈ జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయుల వివరాలు కూడా సేకరించి ఫ్యూచర్ సిటీలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా అధ్యక్ష? కార్యదర్శులు శేరిబాయి గణేష్ మైల సైదులు రాష్ట్ర ఐటీ పరిశ్ర మల శాఖ మంత్రి దుద్ధిల్లా శ్రీధర్ బాబు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి పలు అంశాలు వివరించారు. సానుకూలంగా స్పంధించిన మంత్రి దుద్ధిల్లా శ్రీధర్ బాబు పాత్రికేయుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం పాలసీ తయారు చేస్తోంది. ఫ్యూచర్ సిటీలో పాత్రికేయు లకు ఇండ్ల స్థలాలు ఇస్తే అందులో మొదట రంగారెడ్డి జిల్లా పాత్రికేయు లకు ఇచ్చిన తరువాత స్టేట్ వారికి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీనివాస్ చారి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వెంకటేశ్,శ్రీనివాస్, నర్సింహ్మా, రాజశేఖర్,సత్య నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు అంజి,యాదయ్య, కాంత్రి, శ్రీశైలం, జిల్లా ప్రచార కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్ శివ కుమార్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీశైలం, అంజి,నియోజక వర్గాల అధ్యక్ష ,కార్యదర్శులు పి.జగన్, రాఘవేందర్ గౌడ్,నరేష్,రాజు, జైచందర్, శంకర్‌లు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- అభివృద్ధికి రూ.2.84 కోట్ల నిధులతో పనులు
- డిసిసి అధికార ప్రతినిధి - గూడూరు శ్రీనివాస్ రెడ్డి



విలేకరుల సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి

**బండ్లగూడ, జూన్, 02, తెలంగాణ కానుక:** కడ్తాల్ మండల కేంద్రంలో విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో కడ్తాల్ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మొత్తం రూ. 2 కోట్ల 84 లక్షల నిధులు వివిధ పథకాల ద్వారా మంజూరై అభివృద్ధి పనులు చేపడుతు న్నట్లు వెల్లడించారు. ఎచ్ఎండిఏ నిధుల ద్వారా సాయిరాం కాలనీలో రూ. 30 లక్షలతో సీసీ రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు పట్టణంలోని వివిధ కాలనీలలో రూ. 50 లక్షలతో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు రూ. 40 లక్షలతో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అదే విధంగా డీఎంఎఫ్ నిధుల ద్వారా రూ. 15 లక్షలతో సీసీ రోడ్లు మరియు అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులు రూ. 10 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. గతంలో మంజూరైన ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రూ. 30 లక్షలతో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా రూ. 20 లక్షలతో సీసీ రోడ్లు అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సీడీఫ్ నిధుల ద్వారా రూ. 15 లక్షలతో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు చేపట్టినట్లు అలాగే ఎంపీ నిధుల ద్వారా రూ. 50 లక్షలతో అసంపూర్తిగా ఉన్న ఎంపీడీవో భవన నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే నిధుల ద్వారా రూ. 10 లక్షలతో తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణం రూ. 14 లక్షలతో కస్తూర్బా బాలికల పాఠశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి 10 లో-వోల్టేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కడ్తాల్ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు మరిన్ని నిధులు తీసుకురావడానికి ప్రజా ప్రతినిధులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం గ్రామీణాభివృద్ధి మౌలిక వసతుల కల్పన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని పేర్కొంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. కడ్తాల్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ సర్పంచ్ రాయికంటి బిక్షపతి,సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్,ఉప సర్పంచ్ యాదగిరి రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్యా నాయక్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్,మాజీ కో-ఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, వార్డ్ సభ్యులు మంకి మహేష్, నాయకులు చెందోజీ,చెగురి మహేష్, కరోల్ల రమేష్, శ్రీకాంత్,లు పాల్గొన్నారు.

# నార్సింగిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## గులాబీ జెండా ఆవిష్కరించిన విష్ణువర్ధన్ రెడ్డి



**నార్సింగి, జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ ప్రజల దశాబ్దాల కల సాకారమై, స్వరాష్ట్రం సిద్ధించిన సుదినాన్ని పురస్కరించుకొని నార్సింగి సర్కిల్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు మంగళవారం నార్సింగి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు కే. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి జెండాను ఆవిష్కరించి, తెలంగాణ నినాదాల మధ్య వేడుకలను ప్రారంభించారు. అమరవీరులకు నివాళులు. ప్రగతిపై ప్రశంసలు జెండా ఆవిష్కరణ అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన తెలంగాణ అమరవీరుల త్యాగాలను ఘనంగా స్మరించుకున్నారు. దశాబ్ది కాలంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అద్భుత ప్రగతిని, స్వరాష్ట్ర ప్రాముఖ్యతను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. నార్సింగి సర్కిల్ మరింత అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పండుగ వాతావరణంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల ఆవరణ అంతా తెలంగాణ నినాదాలు, గులాబీ జెండాల రెపరెపలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షుడు షేక్ ముక్తార్, ముత్యాలు, నిజాముద్దీన్, విష్ణు వర్ధన్, జై సింహ, రవి యాదవ్, గణేష్.నేరేడు స్వామి, మల్లేష్, సత్తార్ ఖాన్, మహమూద్ భాయ్, లక్ష్మీ జై సింహ, మహిపాల్, గణేష్ రెడ్డి, శ్రీనివాస్.చిరంజీవి, ఉదయ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రాజు, సంతోష్, సాయి, రజినీకాంత్, మహేందర్, సంతోష్, మహేష్.నరసింహ, వెంకటేష్, ఆసిఫ్, ప్రియదర్శిని, యు. అరుణ, బిందు, కవిత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బయ్యారం, జూన్, 02, తెలంగాణ కానుక:** బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు బయ్యారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాతా గణేష్ పిలుపు మేరకు బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకం,తెలంగాణ పతాకాలను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించు కున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు,త్యాగాలు,పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రత్యేకత, సంస్కృతి, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.

## బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారిగా రవి కిరణ్ బాధ్యతలు



**బయ్యారం, జూన్, 02, తెలంగాణ కానుక:** బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారిగా పుప్పాల రవి కిరణ్ బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు.ఇక్కడ పనిచేసిన సువర్చల ములకలపల్లి ఫారెస్ట్ రేంజ్ కు బదిలీపై వెళ్లినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రేంజ్ అధికారి మాట్లాడుతూ గతంలో నర్సంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారిగా పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు.అటవీ,వన్య వన్యప్రాణుల సంరక్షణ కొరకు ప్రత్యేక చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు.ఎవరైనా వన్యప్రాణులు వేటాడితే చర్యలు తీసుకుంటామని,వన్య ప్రాణులను వేటాడే వారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారాన్ని గోప్యంగా ఉంచి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. పోడు వ్యవసాయం అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళికను ఆమలు చేయనున్నట్లు తెలిపారు.

## బయ్యారం సొసైటీలో తెలంగాణ తల్లికి అవమానం
### జయశంకర్ ఫోటోతో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**బయ్యారం, జూన్, 02, తెలంగాణ కానుక:** బయ్యారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినో త్సవం ప్రభుత్వ కార్యాల యాలలో ప్రధాన పార్టీ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు .తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా అధికారిక ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం..తెలంగాణ తల్లి విగ్రహానికి,లేదా ఫొటోకి పూలమాలలు వేసి దండలు వేయాలి.తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా భావించే తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తారు.కానీ బయ్యారం సొసైటీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం లేకుండానే జయశంకర్ ఫోటోతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సొసైటీ సీఈవో సురేందర్ నిర్వహించడంపై,వేడుకలకు హాజరైన పలువురు పలు రకాలుగా చర్చించుకున్నారు.దీనిపై సొసైటీ చైర్మన్,సిబ్బంది, పలువురు డైరెక్టర్లు, రైతులు సోసైటీ సిఈవో పై ఆగ్రహం వ్యక్తం చేశారు..

## బయ్యారంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**బయ్యారం, జూన్, 02, తెలంగాణ కానుక:** బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో దీపిక,తాహసిల్దార్ కార్యాలయంలో నాగరాజు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.విజయ్ కుమార్,పోలీస్ స్టేషన్ లో సీఐ రవీందర్,ఫారెస్ట్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ రవి కిరణ్, యునాని వైద్యాశాలలో డా.శంకర్, సోసైటీ కార్యాలయంలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు.అనంతరం మండల ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సునీల్,ఆర్ఐ సందీప్, ఉపేందర్,వెంకన్న, గౌస్ పాషా,ప్రసాద్, చిరంజీవి, ప్రభాకర్,వివిధ పార్టీల నాయకులు,ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## కోయగూడెంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- జెండా ఆవిష్కరించిన సర్పంచ్ లింగా నాయక్.



**బయ్యారం, జూన్, 02, తెలంగాణ కానుక:** బయ్యారం మండలంలో కోయగూడెం గ్రామ పంచాయతీలో తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్ లింగా నాయక్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అమరుల త్యాగాలు ప్రజల ఆకాంక్షలు ఉద్యమస్ఫూర్తితో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి.ప్రతి యువకుడికి అవకాశాలు లభించాలనీ, తెలంగాణ నిర్మాణంలో మనమంతా భాగస్వామ్యం కావాలి.దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం.2014 జూన్ 2న ఆ కల సాకారమైంది.దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది.దీని వెనుక ఎందరో మహామహుల పోరాటం, శ్రీకాంతచారి లాంటి యువకుల ప్రాణత్యాగం ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంది రాంబాబు, సెక్రటరీ భూక్యా వెంకటేష్, వార్డు సభ్యులు గుగులోత్ వీరు నాయక్,గుగులోత్ మంగీలాల్,సూర్నపాక ఎర్రమ్మ, పూసం అరుణ,దారావత్ భాజ్య,మాజీ సర్పంచ్ గుంట కాంతారావు,పూసం వెంకటేశ్వర్లు, తాటి రాణి,యస్.కే. ఇస్మాయిల్,ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిరు పేదలకు వరం- టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



ఉపాధి హామీ కూలీలతో కలిసి భోజనం చేస్తున్న టీపీసీసీ సభ్యులు

**బయ్యారం, జూన్, 02, తెలంగాణ కానుక:** నిరుపేదలకు ఉపాధి హామీ పథకం వరం లాంటిది అని నాడు సోనియా గాంధీ నెత్రుతవ్యం లో ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ పథకం నేడు అందరికీ పని కల్పన దొరకింది అన్నారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కి తోడుగా ఉంటుందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఉపాధి హామీ పనులు జరుగుతున్న సత్తన్న కుంట దగ్గర ఉపాధి హామీ కూలీలతో స్థానిక సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్,ఉప సర్పంచ్ హీరాసింగ్ నాయక్ లతో కలిసి వంట చేసుకొని పని జరుగుతున్న ప్రాంతంలో అందరితో కలిసి భోజనం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఉపాధి కూలీలు ఎండలో మా దగ్గరకు వచ్చి వంట చేసుకొని మా తో కలిసి భోజనం చేయడం సంతోషం అన్నారు ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు కృష్ణా నాయక్, రవి నాయక్, యమున చందన్, సుమన్ నాయక్, శారద,బాబూలాల్ నాయక్, బంచి నాయక్, వినోద్ నాయక్, ఛత్రు నాయక్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను నాయక్,పంచాయతీ కార్యదర్శి జంగయ్య గ్రామ నాయకులు కిషన్ నాయక్, రాందాస్ నాయక్ తుల్సి రాం నాయక్, లక్ష్మణ్ నాయక్, సుధీర్, సాయికుమార్, కిరణ్, దగుడు, దేవ్ సింగ్,ఉపాధి హామీ కూలీలు సక్కు బిచ్చి, లక్ష్మణ్ హున్ని, పాండు, భీక్కు లక్ష్మి, హర్యా రమినీ, జీజ గాంస్య,సర్వన్ కమిలి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది,లు పాల్గొన్నారు

## కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డికి సేవా అవార్డు.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఘన సత్కారం




**సూర్యాపేట, జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం వివిధ శాఖల్లో విశేష సేవలందించిన అధికారులకు సేవా అవార్డులను ప్రదానం చేసింది.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్, జిల్లా ఎస్పీ కె. నరసింహులు సన్మానించి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డికి తన సబ్‌డివిజన్ పరిధిలో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మెరుగైన సేవలందించినందుకు సేవా అవార్డు ప్రదానం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలం దించడం, సమస్యల పరిష్కారంలో చురుకుదనం ప్రదర్శించడం వంటి అంశాలను గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే డీఎస్పీ కార్యాలయంలో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న కుమార్‌కు కూడా ప్రశంసాపత్రం లభించింది. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కోదాడ సబ్‌డివిజన్‌కు ఈ గుర్తింపు రావడం వెనుక పోలీసు అధికారులందరి సమిష్టి కృషి ఉందన్నారు. ప్రజల సహకారం, సిబ్బంది అంకితభావంతోనే మెరుగైన సేవలు అందించగలిగామని పేర్కొన్నారు.సేవా అవార్డు అందుకున్న డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డికి పలువురు పోలీసు అధికారులు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది అభినందనలు తెలిపారు. కోదాడ సబ్‌డివిజన్‌కు ఈ అవార్డు రావడం గర్వకారణమని పేర్కొన్నారు.

## కొంతం దయాకర్ రెడ్డి టౌన్ అధ్యక్షుడిగా నియామకంపై హర్షం ఈర్లదిన్నె సర్పంచ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం!



**పెబ్బేరు, జూన్, 02, తెలంగాణ కానుక:** పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సీనియర్ నాయకులు కొంతం దయాకర్ రెడ్డి (కేడీఆర్) ఇటీవల ఎన్నికైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ.. పెబ్బేరు మండలం ఈర్లదిన్నె గ్రామ సర్పంచ్ బాలరాజు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బాలరాజు మాట్లాడుతూ.. నూతన పట్టణ అధ్యక్షుడి నేతృత్వంలో ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు సకాలంలో అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు తీసుకుంటూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేష్ సాగర్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, ఈర్లదిన్నె ఉప సర్పంచ్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొని నూతన అధ్యక్షుడికి తమ అభినందనలు తెలియజేశారు.

## జగ్గుతండ జిపిలో వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**బయ్యారం, జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగ్గుతండా గ్రామపంచాయతీ ఆవరణలో వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. పంచాయతీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంజ వీరాస్వామి,వార్డ్ సభ్యులు సావిత్రి,యాకేష్,రూపేష్, పావని,స్వాతి, దుర్గారావు,లలిత,కవిత,రాఘవేంద్ర రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ పెద్దలు, గ్రామ యువత,అంగన్వాడి టీచర్లు, వర్కర్లు ఆశా కార్యకర్తలు 108 సిబ్బంది గ్రామ మహిళా సంఘ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదానం మహా పుణ్యకార్యం
### బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు



**హైదరాబాద్, జూన్, 02, తెలంగాణ కానుక:** అన్నదానం మహా పుణ్య కార్యమని బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఆర్ లక్ష్మణ్ రావు అన్నారు. అధిక మాసం మరియు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభ సందర్భంగా, బజరంగ్ సేన సంయుక్త కార్యదర్శి సునీల్ అగర్వాల్ తల్లి దివంగత శ్రీమతి ప్రేమలాతా అగర్వాల్ ఆత్మీయ సంస్మరణార్థం, గౌలిగూడ లోని శ్రీ రామ్ మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ సేన బృంద సభ్యులు మనోజ్, సునీల్, శ్రీనివాస్, ఆకులారెడ్డి పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షులు ఎన్. ఆర్. లక్ష్మణ రావు నాయకత్వం వహించారు. ఆయనతో పాటు అంకితభావం గల బజరంగ్ సేన సభ్యులు భక్తులకు, సమాజానికి సేవ చేయడంలో మనస్ఫూర్తిగా పాల్గొన్నారు. దివంగత ప్రేమలాతా అగర్వాల్ మహోన్నత స్మృతికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం కరుణ, నిస్వార్థ సేవ , భక్తి విలువలను ప్రతిబింబించింది. ఆమె ఆత్మ సమాజానికి దయ, సేవా కార్యక్రమాలకు స్ఫూర్తినిస్తూనే ఉండాలని వారు ఆకాంక్షించారు.

## విధి నిర్వహణలో 'వాసుదేవ్' సేవలు అభినందనీయం: మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్
- పెబ్బేరు మోటార్ వాహన తనిఖీ అధికారి
- (ఎఏంవిఐ ) బదిలీ.. ఘనంగా వీడ్కోలు సన్మానం!



**పెబ్బేరు, జూన్, 02, తెలంగాణ కానుక:** పెబ్బేరు మోటార్ వాహన తనిఖీ అధికారి (వెహికల్ ఇన్‌స్పెక్టర్) కె. వాసుదేవ్ రావు బదిలీపై వెళు తున్న సందర్భంగా ఆయనను పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక మోటార్ వాహన తనిఖీ కార్యాలయంలో జరిగిన వీడ్కోలు సమావేశంలో చైర్మన్ ఆయనకు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. వాసుదేవ్ రావు పెబ్బేరులో అందించిన సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు మరియు వాహనదారులకు అందుబాటులో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ప్రశంసించారు. బదిలీపై కొత్త ప్రాంతానికి వెళ్తున్న ఆయన, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్, మోతే రాములు, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నాయకులు బుర్రమోని రాములు యాదవ్, శ్రీనివాస్ గౌడ్, జమ్ములాచారి, కిషోర్, ఉదయ్ తదితరులు పాల్గొని వాసుదేవ్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యవారిపల్లిలో మిన్నంటిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు
### ఉమ్మడి మండల తొలి తెలంగాణ తల్లి విగ్రహం సాక్షిగా అమరవీరుల స్మరణ.



**పెబ్బేరు, జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పెబ్బేరు మండలంలోనే ఉద్యమ కాలం నాటి (08.07.2013న ప్రతిష్టించిన) మొట్టమొదటి తెలంగాణ తల్లి విగ్రహానికి స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాటి ఉద్యమ రోజులను, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ, ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సొప్పరి బీచుపల్లి, రవి, కురుమూర్తి, మద్దిలేటి, గోవర్ధన్, గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ అసిఫ్ అలీ



**ఆమనగల్లు , జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ గా నియమితులైన రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు.ఆసిఫ్ అలీ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దళపతి గౌడ్,కల్వకుర్తి అసంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొహ్మద్ ఇమ్రాన్ బాబా, తలకొండపల్లి మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్, ఇర్వేన్ బావుండ్లపల్లి సర్పంచ్ మరియు వప్పుగూడ ఉప సర్పంచ్ కిరణ్, మాజీ సర్పంచ్ రాము,సుధాకర్ గౌడ్,అజార్అలీ,క్యామా రాజేష్,రాజు, శ్రీను నాయక్, చెందు,శివ, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాలి

- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు లండన్ చిన్న జంగయ్య



**ఆమనగల్లు , జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యలయ ఆవరణలో అంబేద్కర్ యువజన సంఘం ఫౌండర్ వంకేశవరం భీమయ్య ఆధ్వర్యంలో ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు లండన్ చిన్న జంగయ్య నాయకులతో కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు అమరవీరుల త్యాగాల ఫలితం విద్యార్థుల పోరాటం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ ఉద్యమ చరిత్రను స్మరించుకుంటూ అమరవీరుల సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వసుప్పుల సురేష్ జనరల్ సెక్రటరీ మీసాల రమేష్ జాయింట్ సెక్రటరీ ఎండి అప్సర్ యువజన కోఆర్డినేటర్ వడ్డేమోని శివకుమార్,లు ఉన్నారు.

## ఉప్పలపాడులో అంగరంగ వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బయ్యారం, జూన్, 02, తెలంగాణ కానుక:** బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామపంచాయతి కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.సర్పంచ్ పానుగోతు వెంకన్న నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఏళ్లకుఏళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకున్న కవులు,కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు ,జర్నలిస్టులు, న్యాయ వాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలకు సర్పంచ్ వెంకన్న అభినందనలు తెలిపారు.అన్ని రంగాల్లో ఉప్పలపాడు గ్రామ పంచాయతీనీ ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో ముందుకు వెళ్తామని సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోడి మమత,గాడిదల కేతమళ్ళు,కోడి చిన్న వీరన్న, వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ నిరుద్యోగులకు శుభవార్త

- ఆర్ అండ్ బిలో 222 ఖాళీ ఇంజనీర్ల భర్తీ
- నోటిఫికేషన్ ఇచ్చిన టిజి పబ్లిక్ సర్వీస్ కమిషన్




**హైదరాబాద్, జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరో కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్హత కలిగిన అభ్యర్థులకు ఇది మంచి అవకాశంగా మారనుంది. రోడ్లు, భవనాల శాఖలో మొత్తం 222 ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నోటిఫికేషన్‌లో భాగంగా 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు, 19 ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి జూన్ 18 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఎఇఇ పోస్టులకు జూలై 13 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు జూలై 15 వరకు గడువు కల్పించారు. అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలు, వయోపరిమితి, ఇతర నిబంధనలను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. నియామక ప్రక్రియలో భాగంగా రాత పరీక్షలను ఆగస్టు 10 నుంచి 17 వరకు నిర్వహించనున్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులను తుది ఎంపికకు పరిగణలోకి తీసుకుంటారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు కమిషన్ అధికారిక నోటిఫికేషన్‌ను పరిశీలించాలని సూచిస్తున్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూర్, జూన్, 02, తెలంగాణ కానుక:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తాండూర్ మున్సిపల్ కార్యా లయంలో మెప్మా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారోత్సవాలలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఇందిర మహిళా శక్తి రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీతో పాటు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి.2025-26 ఆర్థిక సంవత్సరంకు గాను బ్యాంక్ లింకేజు ద్వారా 212 సంఘాలకు రూ.28.19 కోట్లు. వడ్డీలేని రుణాలు 1001 సంఘాలకు రూ. 1,61,64,759(కోటి అరవై ఒక్క లక్ష, అరవై నాలుగు వేల, ఏడువందల యాభై తొమ్మిది), స్త్రీ-నిధి ద్వార 332 సంఘాలకు రూ.6.67 కోట్ల రుణం మంజూరు చేయడం జరిగింది పట్టణంలో విధీ వ్యాపారులకు (దాదాపు 5000మందికీ) గాను దాదాపు రూ.8 కోట్ల రుణం మంజూరు. అదేవిదంగా..పట్టణంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళ సంఘాల బలోపే తానికి ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు నడుపుతున్నామని, ముఖ్యమంత్రి తాండూర్ నియోజకవర్గంకు 4 ఆర్టీసీ బస్సులు కేటాయించడం జరిగిందన్నారు.మహిళా సంఘాలకు ఆదాయ వనరులు చేకూర్చాలని ఉద్దేశ్యంతో వడ్ల కొనుగోలు కేంద్రాలు, చిరు వ్యాపారాలు, స్కూల్ యూనిఫామ్స్ తయారీ, మహిళా శక్తి క్యాంటీన్స్, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా విద్య సంస్థలలో మౌలిక సదుపాయల కల్పన మహిళ సంఘాలకు అప్పగించడం జరిగిందని వివరించారు.అదే విధంగా తాండూర్ నియోజక వర్గంలో ప్రతి గ్రామానికి మహిళా సమైక్య భవనలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ప్రజా పాలనలో స్వయం సహాయక సంఘాల బలోపేతం, మహిళలకు వడ్డీ రహిత రుణాలు, ఉపాధి అవకాశాలు, వంటి కార్యక్రమాల ద్వారా మహిళల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. నూతనంగా మంజూరైన మహిళా సమైక్య భవనాల పనులు త్వరలో ప్రారంబించనున్నట్లు స్పష్టం చేశారు.

## రూ. 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్..

### కానీ అది శిలాఫ లకానికే పరిమితమైనది

- ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోరంగా విఫలం
- రైతులకు ఎరువులు డిఎపి అందుబాటులో ఉండేలా ముందస్తుగా చర్యలు చేపట్టాలి
- జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజుగౌడ్,బిఆర్ఎస్ సీనియర్ నర్సిములు




**తాండూర్, జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వికారాబాద్ జిల్లా తాండూర్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జెండా ఎగుర వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజుగౌడ్ మాట్లాడుతూ.. గతంలో ఉన్నటువంటి మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు తాండూర్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. విద్యార్థులు విద్య నభ్యసించెందుకు రూ. 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ అన్నారు. కానీ ఆది శిలాఫలకానికే పరిమితం అయిందని అన్నారు. అదికూడా సిఎం లగచర్లకి తీసుకువెళ్లారని.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి ఎక్కడా అంటూ.. ప్రశ్నించారు. రైతుల నుంచి సకాలంలో ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని.. మరో వైపు. వర్షాలతో రైతులు అవస్థలు పడుతున్నారని అన్నారు. అదేవిదంగా రైతులకు ఎరువులు, డిఎపి అందుబాటులో ఉండేలా ఎమ్మెల్యే ముందస్తుగా చర్యలు చేపట్టాలని అన్నారు. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నర్సిములు మాట్లాడు తూ.. గత బిఆర్ ఎస్ హయాంలో పది ఏళ్ళలో అనేక రంగాలలో అభివృద్ధి సస్యశ్యామలంగా విరాజి ల్లిందని తెలిపారు. రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. కే సి ఆర్ పోరాటంతో తెలంగాణ రాష్టాన్ని సాధించుకుని.. అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు.ఆరు గ్యారంటీ లు, 420 హామీలు అమలు కాలేదని ప్రశ్నించారు. సమావేశం లో బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

## అమరుల తాగ్యాల వల్లే తెలంగాణ సాధ్యం..

- సర్పంచ్ సరస్వతి రాందాస్ నాయక్.



**బయ్యారం, జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో మంగళవారం స్థానిక సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సర్పంచ్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ స్వరాష్ట్ర స్వప్నం సాకారమైన శుభదినం, కోట్లాది ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం, అమరుల ఆశయాలకు అక్షరరూపం తెలంగాణ,సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లుగా సమానత్వం,సామాజిక న్యాయం రెండు రెక్కలుగా ప్రజాపాలనలో తెలంగాణ ప్రగతి శిఖరాల వైపు సాగిపోతూ దేశానికే దిక్సూచిగా నిలుస్తోన్న శుభ సందర్భంగా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కార్యదర్శి సరిత,ఉప సర్పంచ్ చుంచు మమతా, వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనిషా,బాధవత్ లల్యా నాయక్,గుగులోత్ భద్రు నాయక్,బానోత్ సరిత,సపవత్ అనిత, స్కూల్ చైర్మన్ గుగులోత్ స్వరూప మహేష్,స్కూల్ హెచ్ఎం మాలోత్ శంకర్,స్టాప్,అంగన్వాడి టీచర్ గంగవత్ పద్మ,ఆశ వర్కర్ చుంచు సుగుణ,మాజీ ఎంపీటీసీ గంగావత్ గోపాల్ నాయక్,కొత్తపల్లి సీతారాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాట్ల వెంకన్న, చెరుకుపల్లి రవి,నాయకులు మంగీలాల్,భిక్కు, వీరన్న,వెంకన్న, బాలకృష్ణ,సంతోష్, హరీష్,గోపి, ఉప్పలయ్య, వల్మా,గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవిర్భావ వేడుకలు



**కుత్బుల్లాపూర్, జూన్, 02, తెలంగాణ కానుక:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ప్రగతి నగర్, ఉషోదయం కాలనీ, గాజులరామారం గాంధీ నగర్‌లలో నిర్వహించిన పలు జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు రైతులు ఆకాంక్షలు ఆశయాల కనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి

### మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్



**గుడిమల్కాపూర్, జూన్, 02, తెలంగాణ కానుక:** రాష్ట్ర ప్రజలు రైతులు ఆకాంక్షలు ఆశయాల కనుగుణంగా సాధించుకున్న రాష్ట్ర అవతరణ ఉద్దేశాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తలారి మల్లేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో అభివృద్ధి సంక్షేమాలను సాధించేందుకు తద్వారా ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందినప్పుడే రాష్ట్ర అవతరణ ఉద్దేశం నెరవేరుతుందని తెలిపారు ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ ముదిరాజ్, డైరెక్టర్లు కార్యాలయ సిబ్బంది రైతులు కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం జీపీ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.



**బయ్యారం, జూన్, 02, తెలంగాణ కానుక:** బయ్యారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి మాట్లాడుతూ... ప్రజలంతా కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం 11ఏళ్లు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ దీపిక,ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,వార్డు సభ్యులు, పెద్దినేని శాంత, బట్టు ఉమాదేవి,బానోత్ సునీత,శీలం సరోజన,ములుకురి వీరారెడ్డి,కిసాన్ జిల్లా ప్రధానకార్యదర్శి పెద్దినేని వెంకటరశ్వరరావు, కొండ్రేడ్డి సోమిరెడ్డి, తగిర సత్యనార్యాయణ రెడ్డి,నందగిరి భద్రయ్య,తాటి జనార్ధన్,మండా రేణుక,నందిపాటి బవాణి,ఆకునూరి సూర్యనారాయణ, రామగిరి వెంకటేశ్వర్లు,లింగయ్య,బీరెడ్డి శ్రీనివాస్, మాడే బాబు,పులి మల్లయ్య,నద్దునురి లింగయ్య,నిమ్మల సోమిరెడ్డి,బీమనపల్లి యాదగిరి, కంకటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి బోల్తాపడ్డ కారు ఇద్దరు వ్యక్తుల దుర్మరణం

**నాగర్ కర్నూల్, జూన్, 02, తెలంగాణ కానుక:** జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. వంగూరు గ్రామానికి చెందిన బాలు, ప్రవీణ్ మరో వ్యక్తి కారులో జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై వెళుతున్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గేటు సమీపంలో కారు ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో బాలు, ప్రవీణ్ ప్రాణాలు కోల్పోయారు.మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వ్యక్తిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు బాలు, ప్రవీణ్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన పాలకవీడు తహసీల్దార్ కేసి ప్రమీల



**సూర్యాపేట, జూన్, 02, తెలంగాణ కానుక:** సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గం, పాలకీడు మండలం తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న కేసి ప్రమీల డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందారు. రెవెన్యూ శాఖలో ఆమె అందించిన సేవలు, పరిపాలనా సామర్థ్యం, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన చొరవకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ పదోన్నతిని కల్పించింది. తహసీల్దార్‌గా పనిచేసిన కాలంలో భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రెవెన్యూ పరిపాలనలో సమర్థవంతమైన విధానాలతో ప్రజల ప్రశంసలు పొందారు. డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, వివిధ వర్గాల ప్రజలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కేసి ప్రమీల పదోన్నతి పాలకవీడు మండలానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు.

## హైదరగూడలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**అత్తాపూర్. జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి హైదర్ గూడ చౌరస్తాలో జాతీయ జెండా ఎగురవేసినారు. గ్రామ పెద్దలు గ్రామ ప్రజలందరూ కలిసి ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో కొలన్ సుభాష్ రెడ్డి, మోంద్ర కొమురయ్య, కొంగళ్ళ బుచ్చయ్య, సోమారం రవీందర్, బర్ల మల్లారెడ్డి, సోమారం రాజ్ కుమార్, కొండమీది హరినాథ్, కొలన్ సుధాకర్ రెడ్డి, రావుల జంగయ్య, బీట్కూరి హరినాథ్, సనివెల్లి జయానంద్ రెడ్డి, నల్లింగ్ రమేష్, చిట్టిగారి చిన్నా నరేందర్, యం. బాలసుబ్రమణ్యం, యూ. శ్రీకాంత్, సాబాధ విజయ్ కుమార్, సులిగె వెంకటేష్, కాకులారం కృష్ణ, గొరిగే రాజు, మ్యాడం రాము, ఆర్. సదానంద్, పొట్ట అనిల్, దాంచెట్టి రాజేష్, రవీందర్ గౌడ్, నల్లింగ్ అజయ్, రాజేష్ కుమార్, సురేష్ భాటి, గట్టగోని మధు, కన్నయ్య లాల్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం ఫాబిసిటీ లో 33కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్యా నాయక్



**మహేశ్వరం, జూన్, 02, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలో.. మంగళవారం మహేశ్వరం పరిధి లోని ఫాబిసిటీ 33కేవీ విద్యుత్ ఉపకేంద్రములో 12.5 ఎంవిఎ పవర్ ట్రాన్స్ఫర్మర్ ని అలాగే ఫ్యూచర్ సిటీ లోని మీర్ఖాన్ పేట్ 33కేవీ విద్యుత్ ఉపకేంద్రం లో 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫర్మర్ ల ను రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్య నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దాదాపు 3కోట్ల రూపాయల తో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటివల్ల ఫాబిసిటీ లోని పరిశ్రమలకు అలాగే ఫ్యూచర్ సిటీ లో ఏర్పాటు చేసే పరిశ్రమలకు నిరంతరమైన, నాణ్యమైన విద్యుత్ అందుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో రాజేంద్రనగర్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, డిఈ లు గోపాలకృష్ణ, భాస్కర్, ఏడిఈ లు రామలింగారెడ్డి, స్వాతి ఏఈ లు చక్రపాణి, వేణుగోపాలరెడ్డి, రవితేజ, నర్సింహారావు లు పాల్గొన్నారు.

## పెబ్బేరులో మిన్నంటిన తెలంగాణ దశాబ్ది ఉత్సవ సంబరాలు

### ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వెన్నెల రెపరెపలు.. అమరవీరులకు ఘన నివాళి!





**పెబ్బేరు, జూన్, 02, తెలంగాణ కానుక:** పెబ్బేరు మున్సిపాలిటీతో పాటు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యాలయాల వారీగా జెండా ఆవిష్కరణలు:మున్సిపల్ కార్యాలయం: మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం: తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. మార్కెట్ యార్డ్: మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి జెండాను ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్: ఎస్ఐ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. (ఇవే కాకుండా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, సింగిల్ విండోలో చైర్మన్ గౌని కోదండరామిరెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జి.నరసింహ గౌడ్ ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు జెండాలను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు). అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: మున్సిపల్ చైర్మన్ ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల పోరాట ఫలితంగా సిద్ధించిన తెలంగాణలో అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రజా సంక్షేమం, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల కల్పనతో ప్రగతి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు. వనపర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అంకితభావంతో నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల సహకారంతో పెబ్బేరు పట్టణాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేస్తూ, ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంబరాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, మీడియా ప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బంగారు తెలంగాణాను నిర్మిద్దాం-అమర వీరుల కలలను సాకారం చేద్దాం

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బత్తుల సోమయ్య



**ఖమ్మం, జూన్, 02, తెలంగాణ కానుక:** బంగారు తెలంగాణాను నిర్మించడంతోపాటు అమర వీరుల కలలను సాకారం చేద్దామని తెలంగాణ ఉద్యమకారుడు బత్తుల సోమయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఎదులాపురం మునిసిపాలిటీ ఆటోనగర్ లో జరిగిన కార్యక్రమంలో సోమయ్య మాట్లాడారు తొలుత రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురష్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు తొలిమలి తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు, తెలంగాణ కోసం తమ జీవితాన్ని అంకితమనర్చిన మహానుభావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు స్వీట్లు పంపిణి చేసారు అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తు అనేక దశాబ్దాల పాటు నీళ్లు నిధులు, నియామకాలతో పాటు తెలంగాణ అస్తిత్వంకోసం సాగిన పోరాటం మనం విజయం సాధించడం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని కొనియాడారు. ముల్కి- నాన్ ముల్కి పై జరిగిన నిజాం కాలంలోనే తెలంగాణ అస్తిత్వం, పోరాటం ఉద్యమం ఎంతటి మహత్తరమైనదో అనంతరం 1969లో జరిగిన తొలి తెలంగాణ పోరాటం సందర్భంగా ఖమ్మం జిల్లా వేదికగా ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభమైన విషయాన్ని గుర్తు చేస్తూ ఆ నాడే కొన్ని వందల మంది ప్రాణ త్యాగాలు చేశారని తెలిపారు ఈ క్రమంలోనే మలి తెలంగాణ ఉద్యమం సకల జనుల ఆమోదంతో ఉవ్వెత్తున లేచి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంపై ఆ నాటి యూపీఏ ప్రభుత్వం నుంచి సానుకూల ప్రకటనను వెలువరించిందని అన్నారు ప్రత్యేక తెలంగాణ పోరాటం కేవలం నీళ్లు నిధులు నియామకాలే లక్ష్యంగా సాగలేదని దీనిలో అంతర్భాగంగా మన అస్తిత్వం ప్రధానంగా ఉన్న విషయాన్ని ఎత్తి చూపుతూ దొరల ఆంధ్ర వలస వాదుల పాలనలో ధ్వంసమైన ప్రజాస్వామిక విలువలు సామాజిక తెలంగాణ అంతర్లీన భావనతో కదలాడిన యావత్ తెలంగాణ ప్రజానీకం నేడు భౌగోళిక తెలంగాణ ఏర్పాటుతో మరోసారి దగాకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు సబ్బండ వర్గాల సమాహారం తెలంగాణ అస్తిత్వం తెలంగాణ జీవన శ్రవంతి అని గుర్తు చేస్తూ... భౌగోళిక తెలంగాణ ఏర్పడినా తెలంగాణ ప్రజానీకానికి ఒనగూడింది ఏమీలేదని మరోసారి ఆంధ్ర వలస వాదుల పెత్తనమే కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు దశాబ్దాల పాటు కొనసాగిన తెలంగాణ పోరాటం-అస్తిత్వంలో ఏనాడు కూడా సహకరించని పైగా విద్రోహానికి పాల్పడ్డ కొన్ని వర్గాలు తెలంగాణ ఆవిర్భావ ఫలాలు ముందు వరసలో నిలబడి అందుకోవడం గమనార్హమని అన్నారు. ఎట్ట కేలకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్‌లను అంగీకరించి కమిటీ వేయడం హర్షించ దగ్గ, స్వాగతించ దగ్గ మంచి నిర్ణయమని అన్నారు త్వరలోనే కమిటీ నిజమైన అర్హులైన ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత క్రమంలో గౌరవ సత్కారాలను అందజేయాలని అన్నారు ఇంతటితో తెలంగాణ ఉద్యమకారుల లక్ష్యం నెరవేరి పోదని సామాజిక తెలంగాణ బంగారు తెలంగాణ దిశగా మన ప్రయాణం కొనసాగాలని పిలుపునిచ్చారు అప్పుడే తెలంగాణ అమర వీరులకు మనం నిజమైన నివాళి అర్పించిన వారవుతామని బత్తుల సోమయ్య ప్రకటించారు ఈ కార్యక్రమంలో శిరీష రెడ్డి రంజిత్ రెడ్డి అంగిడి బిక్షం అంబాల రామారావు కుక్క సత్యం తునికిపాటి చారి కాలింగ్ గురవయ్య రామాంజనీయులు, బోలికొండ పాపయ్య అశోక్ సింగ్ జంపని అంజయ్య, వాడిత్య రాజేష్ నాయక్ వడ్డెబోయిన వెంకటేశ్వర్లు అప్పలనేని రామారావు మస్నా రమేష్ అర్వపల్లి లక్ష్మీనారాయణ ధనుంజయ నర్సింహా తోట వెంకటనారాయణ లంజపల్లి రామస్వామి గజ్జెల ఎల్లయ్య ఉల్లంగి పద్మ, అరుణ సుజిత గుమ్మ సీతమ్మ కూరపాటి కృష్ణమూర్తి, వీరబాబు బిక్షమా చారి దరిపల్లి వీరబాబు రామ్మూర్తి నాయక్ మంగీలాల్ నాయక్, మీగడ రామారావు రిటర్డ్ ఆర్ ఐ ముత్యయ్య రిటైర్డ్ వి ఈ ఓ గోవిందు అమరవీరులు విమల్ ప్రసాద్ భార్య ఉమా గద్దల కొండలు భార్య స్రవంతి ఉస్మానియా యూనివర్సిటీ మోదుగు సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్‌లకు వినతిపత్రాలు అందజేసిన అంగన్వాడీలు



**చింతలపాలెం, జూన్, 02, తెలంగాణ కానుక:** అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు మంగళవారం సర్పంచ్‌లకు వినతిపత్రాలు అందజేశారు. చింతలపాలెం మండల కేంద్రంలో సర్పంచ్‌కు వినతిపత్రం సమర్పించగా, గుడిమల్కాపురం గ్రామంలో అంగన్వాడీ టీచర్ల సంఘం అధ్యక్షురాలు విజయలక్ష్మి సర్పంచ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన రూ.18 వేల వేతనాన్ని వెంటనే అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, తమ సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

## సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపీ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం, జూన్, 02, తెలంగాణ కానుక:** సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం నాయకుడు కూరాకుల గోపి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో గోపి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు ఆయన మరణం జర్నలిజం రంగానికి తీరని లోటని పేర్కొన్నారు ఈ సందర్భంగా శోకసంద్రంలో ఉన్న గోపి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు భగవంతుడు గోపి ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని నామ ప్రార్థించారు

## మణికొండ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మణికొండ, జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం అనేది భారతదేశ చరిత్రలోనే అతి పెద్ద ప్రజాస్వామిక పోరాటమని సీతారాం ధూళిపాల అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కాలనీలలో బీ ఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుక బడిన ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాలలో ముఖ్యంగా నీళ్లు, నిధులు, నియామకాలలో వివక్ష కారణంగా అందుకు వ్యతిరేకంగా దశాబ్దాల పాటు ఈ ఉద్యమం కోనసాగింది. 1969 లో తొలిదశ తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో పోలీసు కాల్పుల్లో 369 మంది విద్యార్థులు, యువకులు ప్రాణాలు కోల్పోయారు. తదనంతరము 2001 నుండీ 2014 వరకు అమర వీరుల త్యాగాల ఫలితంగా, అవిశ్రామముగా జరిగిన మలిదశ ఉద్యమాల ఫలితంగా 2014 జూన్ 2 వ తేదీన తెలుగు ప్రజల చిరకాల కోరిక మేరకు భారతదేశ 29 వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. ఈ వేడుకలను నెక్నంపూర్ వై.యస్.ఆర్ కాలనీలో, మణికొండ పాత ఆంధ్రా బ్యాంకు పుప్పాలగూడ ఎల్.ఐ.సి కాలనీ లో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ, నెక్నంపుర్ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నార్సింగి, జూన్, 02, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించిన ఓబిసి మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ నార్సింగి మున్సిపాలిటీ బీజేపీ మాజీ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్.గారు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు కృష్ణ , జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ శివరాజ్ , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గణేష్ , ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి , నార్సింగ్ మున్సిపాలిటీ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి అరవింద్ బిజెపి ఉపాధ్యక్షులు చెన్నయ్య బిజెపి సీనియర్ నాయకులు రాజ్ కుమార్ , ఎస్సీ మూర్చ ఉపాధ్యక్షులు బాలరాజు సుదర్శన్ శ్రీనివాస్ క్రాంతి రాజ్ కుమార్ మల్లేష్ క్రాంతి , బాలు రఘు నాయకులు పాల్గొన్నారు

## కోకాపేటలోని శ్లోక ది గ్లోబల్ స్కూల్ ల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**నార్సింగి, జూన్, 02, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్ లో శ్లోక ది గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపాల్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో పోరాడిన నాయకులు విద్యార్థులు ఉద్యమకారులు అమరుల త్యాగాలను గుర్తించుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 2న రాష్ట్ర ప్రజలు గర్వంగా జరుపుకునే పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసంగాలు, దేశభక్తి గీతాలు, తెలంగాణ గొప్ప సంస్కృతి, వారసత్వాన్ని చాటిచెప్పే కార్యక్రమాలు జరిగాయి. రాష్ట్ర వీరుల పోరాటాలను పాఠశాల యాజమాన్యం స్మరించుకుంటూ, ఐక్యత, అంకితభావం, సమాజ సేవ వంటి విలువలను ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఐపీఎల్ 2026 ఓవర్.. వాట్ నెక్స్ట్.? 2027 వరల్డ్ కప్ వరకు టీమిండియా పూర్తి షెడ్యూల్ ఇదే.!



మే 31 నాటికి ఐపీఎల్ పండుగ ముగిసింది. ఆర్సీబి వరుసగా రెండోసారి ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకుంది. ఇకపోతే అభిమానుల్లో ఐపీఎల్ 2026 ముగియడంతో భారత్ కు సంబంధించిన మ్యాచ్ లపై ఆసక్తి నెలకొంది. అయితే భారత్ టీ20 వరల్డ్ కప్ 2026 టైటిల్‌ను సొంతం చేసుకున్న తర్వాత ఇప్పుడు తదుపరి లక్ష్యాలపై దృష్టి సారించింది. ఐపీఎల్ 2026 సీజన్ ముగియడంతో ఆటగాళ్లు మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌కు సిద్ధమవుతున్నారు. రాబోయే 18 నెలలు టీమిండియాకు కీలకంగా మారనున్నాయి. ఒకవైపు 2027 వన్డే వరల్డ్ కప్, మరోవైపు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డౌబ్ల్యూజ) ఫైనల్ లక్ష్యాలతో భారత జట్టు సుదీర్ఘ క్రికెట్ ప్రయాణాన్ని మొదలు పెట్టనుంది..

**ఆఫ్ఘనిస్తాన్ సిరీస్‌తో కొత్త ప్రయాణం:**
ఐపీఎల్ ముగిసిన వెంటనే భారత జట్టు తొలి సవాల్‌గా ఆఫ్ఘనిస్తాన్‌ను ఎదుర్కోనుంది. స్వదేశంలో జరగనున్న ఈ సిరీస్‌లో ఒక టెస్ట్, మూడు వన్డే మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. జూన్ 6 నుంచి జూన్ 20 వరకు జరిగే ఈ సిరీస్‌తో టీమిండియా కొత్త సీజన్‌ను ప్రారంభించనుంది. ఈ సిరీస్ తర్వాత భారత జట్టు వరుసగా ఇంగ్లాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి బలమైన జట్లతో తలపడనుంది. దీంతో జట్టు బలం, బెంచ్ స్ట్రెంగ్త్, యువ ఆటగాళ్ల ప్రతిభకు పరీక్షగా ఈ షెడ్యూల్ నిలవనుంది.

**ఇంగ్లాండ్ పర్యటన:**
జూలై నెలలో భారత్ ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఐదు టీ20లు, మూడు వన్డేలతో కూడిన ఈ సిరీస్ జూలై 1 నుంచి 19 వరకు జరుగుతుంది. విదేశీ గడ్డపై ఇంగ్లాండ్‌ను ఎదుర్కోవడం ఎప్పుడూ సవాల్‌గా ఉంటుంది.

**శ్రీలంక, బంగ్లాదేశ్ సిరీస్‌లు:**
ఆగస్టులో శ్రీలంక పర్యటనలో రెండు టెస్టులు, రెండు టీ20 మ్యాచ్‌లు ఆడనున్న భారత్.. సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది. ఈ సిరీస్‌లు ప్రపంచ కప్ ప్రణాళికలకు కీలకంగా మారనున్నాయి. అదే నెలలో ఆఫ్ఘనిస్తాన్ గడ్డపై మరోసారి మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్ కూడా టీమిండియాకు ఎదురుచూస్తోంది.

**ఏషియన్ గేమ్స్‌లో భారత్:**
సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జపాన్ వేదికగా జరిగే ఏషియన్ గేమ్స్‌లో క్రికెట్ టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. ఈ టోర్నీలో భారత్ మరోసారి స్వర్ణ పతకంపై కన్నేసే అవకాశం ఉంది. యువ ఆటగాళ్లకు ఈ మెగా ఈవెంట్ మంచి వేదికగా నిలవనుంది.

**న్యూజిలాండ్, వెస్టిండీస్ సవాల్:**
అక్టోబర్‌లో వెస్టిండీస్ భారత్‌కు రానుండగా, ఆ తర్వాత భారత జట్టు న్యూజిలాండ్ పర్యటన కూడా అత్యంత కీలకంగా మారనుంది. రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. న్యూజిలాండ్ పరిస్థితుల్లో విజయం సాధించడం ఎప్పుడూ కష్టమే. అందువల్ల ఈ పర్యటనపై సెలెక్టర్లు, కోచ్‌ల దృష్టి ప్రత్యేకంగా ఉండనుంది.

# ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌లో భారీ మార్పు డే టెస్టుల్లో పింక్ బాల్ ట్రయల్.!



అంతర్జాతీయ క్రికెట్ మండలి మహిళల క్రికెట్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న తొలి మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌లో కీలక మార్పులు చేసింది. వచ్చే ఏడాది శ్రీలంక వేదికగా జరగనున్న ఈ టోర్నీని మొదట జూన్-జూలై నెలల్లో నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ, తాజాగా ఫిబ్రవరి నెలకు మార్చినట్లు ఐసీసీ ప్రకటించింది. అహ్మదాబాద్‌లో తాజాగా జరిగిన ఐసీసీ త్రైమాసిక సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఆమోదించారు. ఎనిమిది జట్లు పాల్గొనే ఈ టోర్నీ ఫిబ్రవరి 14 నుంచి 28 వరకు టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. అయితే షెడ్యూల్ మార్పుకు గల కారణాలను ఐసీసీ వెల్లడించలేదు. ఈ టోర్నీ కారణంగా న్యూజిలాండ్-ఆస్ట్రేలియా మహిళల సిరీస్‌తో కొంత మేర షెడ్యూల్ మారవచ్చు.ఈ సమావేశంలో 2028 మహిళల టీ20 ప్రపంచకప్ అర్హత రూట్ మ్యాప్ ను కూడా ఐసీసీ ఖరారు చేసింది. పాకిస్థాన్ ఆతిథ్యమివ్వనున్న ఈ మెగా టోర్నీలో భారత్ తన మ్యాచ్‌లను తటస్థ వేదికలో ఆడనుంది. 12 జట్లతో నిర్వహించే ఈ టోర్నీకి 10 జట్లు నేరుగా అర్హత సాధిస్తాయి. 2026 మహిళల టీ20 ప్రపంచకప్‌లో టాప్-8 స్థానాల్లో నిలిచిన జట్లు, ఆతిథ్య దేశం (అర్హత పొందకపోతే), అలాగే 2026 జూలై 6 నాటికి ఐసీసీ మహిళల టీ20 ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమ స్థానాల్లో ఉన్న జట్లు నేరుగా ప్రవేశం పొందనున్నాయి. మిగిలిన రెండు స్థానాలను 10 జట్లతో జరిగే గ్లోబల్ క్వాలిఫయర్ ద్వారా నిర్ణయిస్తారు. దీనికి ప్రాంతీయ క్వాలిఫయింగ్ టోర్నీలు మద్దతుగా ఉంటాయి.అహ్మదాబాద్ సమావేశంపై స్పందించిన ఐసీసీ ఛైర్మన్ జీఖఎ రాష్ట్రుఖష్ట్ర, ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభివృద్ధి, సమర్థవంతమైన పరిపాలన, సమాన అవకాశాల కల్పనపై ఐసీసీ కట్టుబడి ఉందని తెలిపారు. మహిళల క్రికెట్, అభివృద్ధి చెందుతున్న దేశాల క్రికెట్, ఫ్రాంచైజీ లీగ్‌ల నిర్వహణ వంటి అంశాలపై తీసుకున్న నిర్ణయాలు అభిమానులకు మరింత పోటీతో కూడిన, ఆసక్తికరమైన క్రికెట్‌ను అందించడంలో దోహదపడతాయని పేర్కొన్నారు. మరోవైపు టెస్ట్ క్రికెట్‌లో వెలుతురు సమస్య కారణంగా ఆటకు అంతరాయం కలగకుండా ఉండేందుకు మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది. డే టెస్టు మ్యాచ్‌ల్లో అవసరమైన సమయంలో ఎర్ర బంతి స్థానంలో పింక్ బాల్ వినియోగానికి ప్రయోగాత్మకంగా అనుమతి ఇచ్చింది. ఇప్పటివరకు పింక్ బాల్‌ను కేవలం డే-నైట్ టెస్టుల్లో మాత్రమే ఉపయోగిస్తున్నారు. 2015 నవంబర్‌లో తొలి డే-నైట్ టెస్టు నిర్వహించారు. ప్రేక్షకులను ఆకర్షించడం, టెస్ట్ క్రికెట్‌కు కొత్త ఉత్సాహాన్ని తీసుకురావడం లక్ష్యంగా పింక్ బాల్ టెస్టులను ప్రవేశపెట్టారు. ఇకపై వెలుతురు తక్కువగా ఉన్న పరిస్థితుల్లో ఎర్ర బంతితో ఆట కొనసాగించడం కష్టమైతే, పింక్ బాల్‌ను ఉపయోగించి ఆటను కొనసాగించే అవకాశాన్ని పరిశీలించనున్నారు. దీంతో టెస్ట్ మ్యాచ్‌ల్లో వర్షం లేదా వెలుతురు కారణంగా కోల్పోయే ఆట సమయం తగ్గే అవకాశం ఉందని ఐసీసీ భావిస్తోంది.

### టీమిండియా ఓపెనింగ్ జోడీగా

# వండర్ కిడ్- సిక్సర్ల కింగ్..

### తలుచుకుంటేనే తడిసిపోతుంది భయ్యా!

- ఐపీఎల్ 2026లో అదరగొట్టిన వైభవ్-అభిషేక్
- దూకుడు బ్యాటింగ్‌కు అందరూ ఫిదా
- కొద్ది ఓవర్లలోనే మలుపుతిప్పే సామర్థ్యం
- టీమిండియా ఓపెనింగ్ జోడీగా వండర్ కిడ్-సిక్సర్ల కింగ్



ఐపీఎల్ 2026 సీజన్ ఇద్దరు యువ బ్యాటర్లను మరింతగా వెలుగులోకి తీసుకొచ్చింది. ఆ ఇద్దరే సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ, రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ. ఈ ఇద్దరు తమ దూకుడు బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లకు కంటిమీద కునుకు లేకుండా చేశారు. పవర్‌ప్లే నుంచే బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడిన వండర్ కిడ్ వైభవ్, సిక్సర్ల కింగ్ అభిషేక్ టీ20 క్రికెట్‌లో కొత్త ట్రెండ్‌ను సృష్టించారు. ఐపీఎల్ 2026 అనంతరం భవిష్యత్ టీ20ల్లో టీమిండియా ఓపెనింగ్ జోడీగా అభిషేక్-వైభవ్‌ను చూడాలనే డిమాండ్ అభిమానుల నుంచి బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా వీరిద్దరూ ఎడమచేతి వాటం బ్యాటర్లు కావడం, మ్యాచ్‌ను కొద్ది ఓవర్లలోనే మలుపుతిప్పే సామర్థ్యం కలిగి ఉండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది.

**15 మ్యాచ్‌ల్లో 563 పరుగులు:**
సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడిన అభిషేక్ శర్మ ఈ సీజన్‌లో మరోసారి తన దూకుడు ఆటతో ఆకట్టుకున్నాడు. రూ.14 కోట్ల పారితోషికానికి తగ్గట్టుగా అద్భుత ప్రదర్శన కనబరిచిన అతడు.. జట్టుకు ఎన్నో కీలక విజయాలు అందించాడు. 15 మ్యాచ్‌ల్లో 563 పరుగులు చేసిన అభిషేక్.. 40.21 సగటు, 204.73 స్ట్రైక్‌రేట్‌తో సీజన్‌ను ముగించాడు. అతని అత్యధిక స్కోరు 135 పరుగులు. ఈ సీజన్‌లో ఒక శతకం, నాలుగు అర్ధశతకాలు నమోదు చేశాడు. టోర్నీలో మొత్తం 43 సిక్సర్లు, 50 ఫోర్లు బాది ప్రత్యర్థి బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించాడు.

**16 మ్యాచ్‌ల్లో 776 పరుగులు:**
15 ఏళ్ల వయసులో ఐపీఎల్‌లో సంచలనం సృష్టించిన వైభవ్ సూర్యవంశీ పేరు ఇప్పుడు ప్రపంచ క్రికెట్‌లో మార్మోగుతోంది. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన ఈ యువ బ్యాటర్.. టోర్నీలో అత్యధిక పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. 16 మ్యాచ్‌ల్లో 776 పరుగులు చేసిన వైభవ్.. 48.50 సగటుతో పాటు 237.31 అద్భుత స్ట్రైక్‌రేట్ నమోదు చేశాడు. ఒక శతకం, ఐదు అర్ధశతకాలతో అదరగొట్టిన బుడ్డోడు.. టోర్నీలోనే అత్యధికంగా 72 సిక్సర్లు, 63 ఫోర్లు బాదాడు. అతని దూకుడు బ్యాటింగ్‌కు ప్రపంచ క్రికెట్ దిగ్గజాలు కూడా ఫిదా అయ్యాయి.

**వైభవ్ సూర్యవంశీ ఆధిపత్యం:**
ఐపీఎల్ 2026లో పరుగులు, స్ట్రైక్‌రేట్, సిక్సర్ల పరంగా చూస్తే వైభవ్ సూర్యవంశీ పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు. అయితే అభిషేక్ శర్మ కూడా 200కు పైగా స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేశాడు. వైభవ్ 776 పరుగులు, 237.31 స్ట్రైక్‌రేట్‌తో సీజన్ టాప్ స్కోరర్‌గా నిలవగా.. అభిషేక్ 563 పరుగులు, 204.73 స్ట్రైక్‌రేట్‌తో సన్‌రైజర్స్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అభిషేక్, వైభవ్ ఆటతీరు పరిశీలిస్తే ఆధునిక టీ20 క్రికెట్‌కు సరిగ్గా సరిపోతారు. పవర్‌ప్లేలోనే మ్యాచ్‌ను ప్రత్యర్థి చేతుల్లో నుంచి లాక్కునే సామర్థ్యం వీరిద్దరిలో ఉంది. పేస్, స్పిన్ అనే తేడా లేకుండా బౌలర్లపై ఎదురుదాడి చేయగలరు. ఇద్దరూ ఎడమచేతి బ్యాటర్లు కావడం వల్ల ప్రత్యర్థి కెప్టెన్ల వ్యూహాలను దెబ్బతీయగలరు. ముఖ్యంగా తొలి ఆరు ఓవర్లలోనే భారీ స్కోరు అందించే సామర్థ్యం వీరిని ప్రత్యేకంగా నిలబెడుతోంది.

**తడిసిపోతుంది భయ్యా:**
అభిషేక్ శర్మ ఇప్పటికే భారత జట్టులో అవకాశాలు అందుకుంటుండగా.. వైభవ్ సూర్యవంశీ కూడా త్వరలోనే టీమిండియా జెర్సీ ధరించే అవకాశాలు ఉన్నాయి. ఐపీఎల్‌లో చూపించిన ఫామ్‌ను అంతర్జాతీయ స్థాయిలోనూ కొనసాగించగలిగితే.. రాబోయే సంవత్సరాల్లో టీ20ల్లో భారత జట్టుకు అత్యంత ప్రమాదకర ఓపెనింగ్ జోడీగా అభిషేక్-వైభవ్ నిలిచే అవకాశం ఉంది. ప్రస్తుతం క్రికెట్ అభిమానుల ఆశ ఒక్కటే.. ఈ ఇద్దరు యువ బ్యాటర్లు టీమిండియా తరఫున కలిసి ఓపెనింగ్ చేయాలని, ప్రత్యర్థి బౌలర్లపై విధ్వంసం సృష్టించాలని. వండర్ కిడ్-సిక్సర్ల కింగ్ జోడిని తలుచుకుంటేనే తడిసిపోతుంది భయ్యా అంటూ ఫాన్స్ సరదాగా కామెంట్స్ చేస్తున్నారు.

Printed, Published and owned by Vakiti Ramesh, Printed Mani Raghava Printers #A-20, Vambay Colony, Hyderguda, Rajendra Nagar, Ranga Reddy Dist, Telangana. Published H.No.2-1-108/1, 2nd Floor, Upper pally, Rajendra Nagar, Ranga Reddy Dist.TG-48, Editor Vakiti Jyothi, Cell : 8008887362, RNI NO:TELTEL/2023/85625, Email-telanganakanukatelugudaily.com

CMYK CMYK